ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
ఆదివారం 8-2-2026 పేజీలు : 10

## ఎన్నికల ఫిర్యాదులు సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** 2వ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలు-2026 నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ములుగు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దివాకర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ములుగు మున్సిపాలిటీకి 1వ సాధారణ ఎన్నికలలో మొత్తం 20 కౌన్సిలర్ స్థానాల ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,పారదర్శక ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్,స్టాటిస్టిక్,వీడియో సర్వేయలెన్స్ బృందాలు ఎంసిఎంసి,ఎంసిసి,ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.



మిగతా 2లో...




# ప్రలోభాలు షురూ!

**వరంగల్ :** మునిసిపల్ ఎన్నికల్లో ప్రలోభాలపర్వం మొదలైంది. ఒకవైపు పగటివేళ ఇంటింటి ప్రచారాలు సాగిస్తూ, రాత్రికి పంపకాలు మొదలుపెట్టారు. గల్లీల్లో ఎక్కడికక్కడ దావత్‌లు, పార్టీలు ఊపందుకున్నాయి.అధికార, ప్రతిపక్షాలే కాకుండా పోటీలో ఉన్న అభ్యర్థులంతా ఖర్చుకు వెరవకుండా దావత్‌లు షురూ చేయడం ఈ ఎన్నికల ప్రత్యేకతగా కనిపిస్తోంది. పోలింగ్‌కు ఇంకా అయిదు రోజుల గడువున్నప్పటికీ వార్డుల్లో అభ్యర్థులు ఓటర్లను బుట్టలో వేసుకునే కార్యాచరణ మొదలుపెట్టారు. ఇంటింటికీ హాఫ్ బాటిల్ విస్కీ, అరకిలో చికెన్ పంపిస్తున్నారు. అంతేకాకుం డా గల్లీల్లో యూత్‌కు, సంఘాలకు సాయంత్రం వేళ దావత్‌లు ఏర్పాటు చేస్తున్నారు.

## నేడే ప్రజాపాలన ప్రగతి బాట బహిరంగ సభ

**- ముఖ్య అతిథిగా రానున్న సీఎం రేవంత్ రెడ్డి**

**- సభా స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్**



## గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి చేయించే బాధ్యత నాది

3 లో..

- వర్ధన్నపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం
- మున్సిపాలిటీలో కలిపిన తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తాం
- ఎల్లమ్మ గుడి నిర్మాణానికి సొంత నిధులతో నిర్మాణం చేపిస్తా
- 12 వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి-మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాగరాజు



# రాయపర్తి మండలాన్ని రాష్ట్రస్థాయిలో నిలపాలి

**తాసిల్దార్ శ్రీనివాస్**

**రాయపర్తి మండల స్థాయి సీఎం కప్ పోటీల నిర్వహణ మరియు జిల్లా సెలక్షన్ ఎంపిక**




**రాయపర్తి ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి**
మండల స్థాయి సీఎం కప్ రెండో ఎడిషన్ క్రీడా పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపర్తి క్రీడా ప్రాంగణంలో శనివారం వాలీబాల్, కబడ్డీ అథ్లెటిక్స్ వివిధ క్రీడాంశాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి అధ్యక్షతన, సీఎం కప్ చైర్మన్ జి కిషన్ ,మండల అభివృద్ధి అధికారి రాయపర్తి ఆధ్వర్యంలో ముఖ్య అతిథి గా శ్రీనివాస్ మండల తాహసిల్దార్ రాయపర్తి , మరియు గారే సహేంద్ర బిక్షపతి గ్రామపంచాయతీ సర్పంచ్ మండల సీఎం కప్ కన్వీనర్ వెన్నంపల్లి శ్రీనివాస్ మండల విద్యాశాఖ అధికారి రాయపర్తి, ఎస్ జి ఎఫ్ ఐ మండల ఆర్గనైజ్ కమిటీ అధ్యక్షులు పిడి. కొమ్ము శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, సీనియర్ ఉపాధ్యాయులు వీరభద్ర శర్మ , తదుపరి విజేతలకు మరియు జిల్లాస్థాయి సెలక్షన్ వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాస్ మండల తహసిల్దార్ రాయపర్తి మాట్లాడుతూ రాయపర్తి మండలంను జిల్లా, రాష్ట్రస్థాయిలో, ప్రథమ స్థానంలో ఉండేటట్లు ఆడాలని సూచించారు. ఈకార్యక్రమంలో పీడీలు నాగరాజు,సమ్మయ్య, అన్వర్, నరేష్, సందీప్, రామమూర్తి, రమేష్ ఉపాధ్యాయులు,క్రీడాకారులు,గ్రామస్తులు, పాల్గొన్నారు

# ప్రజా జ్యోతి డైరీ ఆవిష్కరణ..







**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని సిఐ కార్యాలయం లో ప్రజా జ్యోతి నూతన డైరీ ని సిఐ ఎన్. వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం ప్రభుత్వానికి ప్రజలకు వారధి లాంటిదని ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి ప్రజా జ్యోతి తీసుకురావాలని మరియు ఎప్పుడు ప్రజల కోసం పనిచేసే ప్రజా జ్యోతి దినపత్రిక ప్రజల పక్షాన ఉండాలని ఆకాంక్షించారు. అదే క్రమంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ హసీనాబాను అక్బర్ కు ప్రజా జ్యోతి డైరీని అందించడం జరిగింది. హస్సినా భాను మాట్లాడుతూ ప్రజలకు సేవనందిస్తున్న ప్రజా జ్యోతి దినపత్రిక ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజ, గ్రామపంచాయతీ కార్యదర్శి కల్పన, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్, పాత్రికేయులు పరమరాజుల శ్రీనివాస్, మీర్జా ముబిన్, చిటికెసి శ్రీనివాస్, వార్డు సభ్యులు గడ్డం స్వామి, నల్లబూగ సమ్మయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాఫెడ్,బాలవికాస సంస్థల ఆధ్వర్యంలో మంచినీటి పంపుల ఏర్పాటు



**వెంకటాపురం,ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ముకునూరు పాలెం,పెరిక వీధి,సుందరయ్య కాలనీ,విజయపురి కాలనీ,ఎదిర గ్రామాలలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో బాలవికాస సంస్థ సహకారంతో కొత్తగా మంచినీటి చేతి పంపులు ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం చేతి పంపుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు,ప్రజలు,కాఫెడ్ సంస్థ డైరెక్టర్ ఊర్దురాజు,ఆయన బృందం,బాలవికాస సంస్థ ప్రతినిధులు ప్రశాంత్,నరేష్,సురవీడు పంచాయతీ సర్పంచ్ ఇర్పా మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..మంచినీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మారుమూల గ్రామాలను గుర్తించి త్రాగునీటి అవసరాన్ని తీర్చిన బాలవికాస సంస్థకు,కాఫెడ్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి సేవలు గ్రామాల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. పైన పేర్కొన్న ఐదు గ్రామాల ప్రజలు కూడా మారుమూల ప్రాంతాలలో కాఫెడ్ సంస్థ చేస్తున్న సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాఫెడ్ సంస్థ బృందం సభ్యులు పద్మ,ఉష గ్రామ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫిర్యాదులు సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
2వ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలు-2026 నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ములుగు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దివాకర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు మున్సిపాలిటీకి 1వ సాధారణ ఎన్నికలలో మొత్తం 20 కౌన్సిలర్ స్థానాల ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, పారదర్శక ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్,స్టాటిస్టిక్,వీడియో సర్వేయలెన్స్ బృందాలు ఎంసిఎంసి,ఎంసిసి,ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలను ప్రలోభ పెట్టే నగదు,మద్యం,కానుకల పంపిణీ,ప్రచారం,అక్రమ నగదు రవాణా,ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టికి వచ్చిన కంట్రోల్ రూం నెంబర్ 18004257109లో ఫిర్యాదు చేయవచ్చని,ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 24 వార్డు ప్రచారంలో ముందంజలో వేముల జ్యోతి శ్రీకాంత్

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 7**



భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 24వ వార్డు నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం ల ఉమ్మడి అభ్యర్థి వేముల జ్యోతి శ్రీకాంత్ తనదైన శైలిలో ప్రచారం చేస్తూ, ఓటర్లను ఆకట్టుకుంటూ ముందంజలో ఉన్నారు. ప్రచారం సందర్భంగా వేముల జ్యోతి మాట్లాడుతూ, నేను స్థానికంగా ఉంటూ మీ యొక్క సమస్యల పరిష్కారానికి నిరంతరం చేస్తాను. కావున యొక్క అమూల్యమైన ఓటును కంకి కొడవలి గుర్తుపై వేసి గెలిపించగలరని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉప్పగల్ల కిషోర్ అశోక్ మౌనిక నందిని ఝాన్సీ తో పాటుగా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## జిల్లాస్థాయిలో బహుమతులు పొందిన విద్యార్థుని లను అభినందించిన ప్రిన్సిపల్ : మోర్తల రామరాజు



**నర్సంపేట ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి)**
నర్సంపేట పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మోర్తల రామరాజు తెలిపారు. ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో హనుమకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలలో బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులను జి భవ్య శ్రీ ఫోటో ఎగ్జిబిషన్లో ప్రథమ స్థానం, ఏ నందిని ఉపన్యాసంలో ద్వితీయ బహుమతి సాధించింది. త్వరలో యూనివర్సిటీ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు క్రీడా సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు రవీందర్ రాజ్ కుమార్ శేఖర్ విష్ణు వెంకటేష్ రవికుమార్ లతోపాటు విద్యార్థినిలు కావ్య సుమ అఖిల తదితరులు పాల్గొన్నారు

# గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి చేయించే బాధ్యత నాది

-వర్ధన్నపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

-మున్సిపాలిటీలో కలిపిన తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తాం

-ఎల్లమ్మ గుడి నిర్మాణానికి సొంత నిధులుతో నిర్మాణం చేపిస్తా

-12 వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి-మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాగరాజు




**వర్ధన్నపేట ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి :**
వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులకు సంబంధించి 4,5,6 డిసి తండా దుర్గమ్మ , 1,2,3,9,10 సంబంధించి అంబేద్కర్ సెంటర్ నందు, 7,8,11,12 సంబంధించి ఫిరంగిగడ్డలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రోడ్డు షో, కార్నర్ మీటింగ్ నిర్వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ మరియు సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ,ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జిల్లా ఇన్చార్జి మంత్రిగా వర్ధన్నపేట పట్టణ అభివృద్ధి కోసం అదనంగా 10 కోట్ల రూపాయలు మంజూరు చేయించే బాధ్యత నేనే తీసుకుంటానని తెలపడం జరిగింది. ముఖ్యంగా మున్సిపాలిటీలో కలిపిన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నా సొంత డబ్బులతో ఎల్లమ్మ గుడి నిర్మాణం చేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ప్రజాప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది. ఇప్పటికే మున్సిపాలిటీలలో సీసీ రోడ్లు డ్రైన్లు వేసుకున్నాం.మౌలిక సదుపాయాలు కల్పించుకున్నాము. అందరం కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని పుర పోరులో గెలిపించి స్థానిక సమస్యలను పరిష్కారించుకుందామని తెలపడం జరిగింది. అరులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాది. రెండవ విడత ఏప్రిల్ లో ప్రారంభం అవుతుంది. రాష్ట్రంలో ఇంకా మూడు విడతాలు అర్హులైన ఆడబిడ్డలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం. ప్రజలందరూ ప్రజాప్రభుత్వానికి మద్దతుగా నిలిచి హస్తం గుర్తు మీద ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యత మీరు తీసుకోండి, వర్ధన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధి చేసే బాధ్యత మేము తీసుకుంటామని తెలపడం జరిగింది. చివరగా ప్రజలందరికీ చెప్పేది ఒకటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు తెలిపితే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి కాని వాళ్ల ప్రతిపక్ష నాయకులు ఇది ఇస్తా అది ఇస్తా అని చెప్పి మాయమాటలు చెప్తారు అలాంటి ప్రలోభాలకు లొంగకుండా అధికార పార్టీకి ఓటు వేసి గెలిపించాలని సందర్భంగా ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,వర్ధన్నపేట మున్సిపాలిటీని అన్ని రంగాలుగా అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని తెలియజేస్తూ నియోజకవర్గంలోని ఐనవోలు, పర్వతగిరి, హసన్పర్తి కేంద్రాలలో గెస్ట్ హౌస్లు లేవని, అలాంటి భవనాలు నిర్మించుకోవాల్సిన అవసరం కూడా తనకు లేదని తెలిపారు. పేద ప్రజలకు సొంత ఇళ్లు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్లను తీసుకువచ్చానని, సొంత భవనాలు నిర్మించుకోవడం లేదా భూములు కబ్జా చేయడం తన అలవాటు కాదని స్పష్టం చేశారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం మొత్తం 294 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోనే 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, సబ్ జైల్, మునిఫ్ కోర్టు, మినీ స్టేడియం వంటి కీలక నిర్మాణాలు చేపడుతున్నామని వెల్లడించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయ్యాక ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, న్యాయ సదుపాయాలు మరింత అందుబాటులోకి వస్తాయని అన్నారు.అదేవిధంగా, మరో 35 కోట్ల రూపాయల నిధులతో రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు వంటి పలు మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. తండాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల మధ్య ఎలాంటి తేడా లేకుండా సమానంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దే విధంగా 100% కృషి చేయాలని మంత్రి గారిని వారు వెంటనే స్పందించి మూడు నుంచి నాలుగు నెలల్లో గ్రామపంచాయతీగా తీర్చిదిద్దానని హామీ ఇచ్చారు.తండాల్లోని యువత కోసం మినీ స్టేడియం నిర్మాణాన్ని తలపెట్టామని, యువతకు క్రీడా అవకాశాలు పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతానని ఎమ్మెల్యే నాగరాజు ప్రజలను హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి ఉ ఖఖణా చైర్మన్ శ్రీ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మాజీ టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్, తో 12వార్డుల అభ్యర్థులు పార్టీ నాయకులు కార్యకర్తలు ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి పర్యటనకు భారీ బందోబస్తు

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)**
నేడు జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కొడవటాంచ ఆలయం మరియు భూపాలపల్లి సభ ప్రాంగణం వద్ద మొత్తం 1100 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. బందోబస్తు పర్యవేక్షణలో భాగంగా 10 మంది డీఎస్పీలు, 40 మంది సీఐలు,ఎస్ఐలు పాల్గొంటారని ఎస్పి అన్నారు.అదనంగా బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, రోప్ పార్టీ ప్రత్యేకంగా మోహరించబడినాయని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేపడుతున్నట్టు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

# బిజెపి అభ్యర్థులను గెలిపిద్దాం

**-నర్సంపేట మున్సిపాలిటీని అభివృద్ధి చేద్దాం**

**-రావు పద్మ ,రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట మున్సిపాలిటీ 25వ వార్డులో బీజేపీ అభ్యర్థి సామల రేణుక కి మద్దతుగా ఎన్నికల ప్రచారం.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 25వ వార్డుల్లో స్థానిక కార్యకర్తలు, నాయకులతో కలిసి గడపగడపకు వెళ్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సామల రేణుక ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించిన నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ప్రభారి రావు పద్మ ,ఎన్నికల ఇంచార్జి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బీజేపీ అభ్యర్థుల మద్దతుగా కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలతో మున్సిపాలిటీ పరిధిలోని ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేసి ఓటర్లను వారి యొక్క అమూల్యమైన ఓటు బిజెపి అభ్యర్థులకు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి చేసారు...

## పరకాల నియోజకవర్గ స్థాయిలో ఘనంగా

# సీఎం కప్ ముగింపు పోటీలు

**దామెర, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):**



పరకాల నియోజకవర్గ పరిధిలో సీఎం కప్ క్రీడా పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. నియోజకవర్గంలోని ఆరు మండలాలు–పరకాల, నడికూడా, దామెర, ఆత్మకూర్, గీసుకొండ, సంగం మండలాల నుంచి ఎంపికైన క్రీడాకారులతో నియోజకవర్గస్థాయి పోటీలు దామెర మండలంలోని డిస్నీల్యాండ్ హై స్కూల్లో నిర్వహించారు. గ్రామీణ స్థాయి నుంచి మండల స్థాయికి, అక్కడి నుంచి నియోజకవర్గ స్థాయికి ఎంపికైన అమ్మాయిలు, అబ్బాయిలు వివిధ విభాగాల్లో పోటీపడ్డారు. ఈ పోటీల్లో సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల ఆర్డీఓ, స్థానిక ఎమ్మార్వో, ఆత్మకూర్ ఎమ్మార్వో జగన్ మోహన్ రెడ్డి దామెర మండల విద్యాశాఖ అధికారి పాల్గొన్నారు. అలాగే ఆరు మండలాల ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు, డిస్నీల్యాండ్ పాఠశాల కరస్పాండెంట్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## న్యాల అశోక్ యాదవ్ కు చిరు సన్మానం

**సంగెం,పిబ్రవరి07(ప్రజాజ్యోతి):**మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయితికి నూతనంగా వార్డు సభ్యుడిగా ఎన్నికైనా గ్రామ బొట్టదారుడు యాదవసంఘం పెద్ద మనిషి,న్యాల అశోక్ యాదవ్ ను శనివారం రోజున గ్రామ పురోహితుడు కొడకండ్ల శ్రీనివాసచార్యులు కొత్త కొమురవెల్లి మల్లన్న గుడిలో శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.



## భయం వీడితే పరీక్షల్లో విజయం తథ్యం

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 07(ప్రజాజ్యోతి):** రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోగు అశోక్ మరియు డాక్టర్ శ్రీలత తెలిపారు. శనివారం వరంగల్ నగరంలోని నరేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గుడి బడి) లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోటివేషనల్ కౌన్సిలింగ్ సెషన్ ను నిర్వహించారు. దీనిలో భాగంగా తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోగు అశోక్ మరియు డాక్టర్ శ్రీలతలు పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై సలహాలు సూచనలు ఇచ్చి విద్యార్థులను ఉత్తేజితులను చేశారు. పరీక్షలు అంటే భయం ఉండకూడదు అని సమయాన్ని సరిగా వినియోగించుకోవాలని ఒక లక్ష్యంతో పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని, ఈ సమయంలో ప్రతి విద్యార్థి ఆశావాహ దృక్పథంతో ఉంటూ నెగెటివ్ ఆలోచనలకు దూరంగా ఉండాలి అని చెప్పారు. పరీక్షల ప్రిపరేషన్లో సమయపాలన చాలా ముఖ్యమని ఈ సమయంలో జంక్ ఫుడ్ ఆయిల్ ఫుడ్ లాంటి వాటికి దూరంగా ఉండి సులభంగా జీర్ణం అయ్యే ఆహారాన్ని తీసుకోవాలని, చదువులో విరామాలు పాటించాలని అనేక అంశాలపై విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి కౌన్సిలింగ్ సెషన్స్ నిర్వహించడం వలన విద్యార్థులలో భయం పోయి పరీక్షలను ఉత్తేజంగా రాసే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బాకీ కోసం గ్రామపంచాయితికి తాళం వేసిన మాజీ సర్పంచ్..లబోదిభోమంటున్న కొత్త సర్పంచ్

**-బిక్కోజినాయక్ తండా గ్రామ పంచాయతీలో పరిపాలన నిలిచిపోయిన ఘటన**

**సంగెం,పిబ్రవరి07(ప్రజాజ్యోతి):**
మండలంలోని బిక్కోజినాయక్ తండా గ్రామ పంచాయతీలో బాకీలు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్ పంచాయతీ కార్యాలయానికి తాళం వేయడం వల్ల పరిపాలన పూర్తిగా స్థంభించిందని నూతన సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ పత్రిక ముఖంగా తెలిపాడు.మాజీ సర్పంచ్ బాధ్యతల్లో ఉన్న సమయంలో చేసిన బిల్లులు ఇప్పటికీ ఇవ్వలేదన్న కారణంతో ఈ చర్యకు మాజీ సర్పంచ్ దిగినట్టు సమాచారం..?దీనిపై ప్రస్తుత సభ్యులతో మాటల దురుసు చోటుచేసుకుంది.పరిపాలన సజావుగా కొనసాగాలంటే ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు



## 9వ వార్డులో సమస్యలు లేకుండా చేస్తాను

**అభివృద్ధి వైపు పట్టం కట్టండి**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 7:**
భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని మంజూరు నగర్ మహబూబ్ పల్లి బీసీ కాలనీ కుందురుపల్లి గ్రామ కాలనీలలో సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చేసి కాలనీల అభివృద్ధి చేస్తానని 9 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అప్పం కిషన్ తెలిపారు. ఒకప్పుడు గ్రామాలుగా ఉన్న ప్రాంతాన్ని మున్సిపల్ పరిధిలోకి చేసి ,ఏండ్లు గడుస్తున్నా కూడా ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితి కనిపిస్తుంది . కావున 9.వ వార్డు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు పై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ,అభివృద్ధి మాత్రమే ఏజెండాగా ప్రజలు గమనించాలని ఓటర్ మహాశయులకి విజ్ఞప్తి చేస్తున్నాను.



## ప్రతి ఒక్కరూ శ్రమదానంలో పాల్గొనాలి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్**





**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 07(ప్రజాజ్యోతి):**
ప్రతి ఒక్కరూ శ్రమదానంలో చురుకుగా పాల్గొని తమ చుట్టుపక్కల ఉన్న పరిసరాల పరిశుభ్రతకు బాధ్యత వహించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. శనివారం నగరంలోని పబ్లిక్ గార్డెన్‌లో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ యువతి యువకులతో కలిసి పబ్లిక్ గార్డెన్ పరిసరాలలో శ్రమదానంలో పాల్గొని, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ, వరంగల్‌ను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. శుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ కోఆర్డినేటర్ అన్వేష్, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, జీడబ్ల్యూఎంసీ అధికారులు, ఇతర శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో యువతి యువకులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ కలెక్టరేట్ ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):** సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియ నున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఓరిజినల్) జిల్లా పౌర సంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు మాత్రమే సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడే ప్రజాపాలన - ప్రగతి బాట బహిరంగ సభ

## -ముఖ్య అతిథిగా రానున్న సీఎం రేవంత్ రెడ్డి- సభా స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,ఫిబ్రవరి 7:** ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు గణపురం మండలం చెల్పూరు గ్రామ శివారులో జరిగే ప్రజాపాలన – ప్రగతి బాట బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, అట్టి సభకు ముఖ్య అతిథిగా రానున్న సీఎం రేవంత్ రెడ్డి రానున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం సాయంత్రం చెల్పూర్ లోని సభా స్థలిని ఎమ్మెల్యే జీఎస్సార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు ఇతర ముఖ్య నేతలతో కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆదివారం జరిగే బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. చెల్పూర్ సభ కంటే ముందు రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. అనంతరం ఆలయంలో రూ.12.15 కోట్లతో చేపట్టిన పునర్నిర్మాణ పనులను ప్రారంభిస్తారని అన్నారు. అనంతరం చెల్పూర్ శివారులో జరిగే ప్రజాపాలన – ప్రగతిబాట బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఒకప్పుడు 600 ఓట్లతో ఉన్న భూపాలపల్లి లక్ష జనాభాతో మున్సిపాలిటీగా, అనంతరం జిల్లా కేంద్రంగా ఏర్పడి విస్తరించిందన్నారు. బీఆర్ఎస్ నేతలు మున్సిపల్ ఎన్నికల్లో వారి ఉనికి కోసమే అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా పోతుందనే అబద్ధపు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని, జిల్లా ఎక్కడికి పోదని, రేపు జరిగే సభలో ముఖ్యమంత్రితో మాట్లాడిస్తానన్నారు. జెన్కో తీసుకొచ్చామని అబద్ధాలు ఆడుతున్నారని, జెన్కో తీసుకొచ్చింది 2006లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 500 మెగా వాట్లు, 2009లో మరో 600 మెగావాట్లను ప్రారంభించినట్లు తెలిపారు. మీలాగా వైట్ పెట్రోల్ దందా, బొగ్గు దందా, ఇసుక దందా.. చేయలేదన్నారు. భూపాలపల్లిలో వందల కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన, మున్సిపాలిటీ అభివృద్ధి చేశామని అన్నారు.



# భూపాలపల్లిలో జోరుగా కొనసాగుతున్న గులాబీ దండు ప్రచారం

## -24, 27, 29వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన గండ్ర జ్యోతి

## -బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 7:** భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు 24, 27,29వ వార్డులో భూపాలపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా 27వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వాసాల ఈశ్వరమ్మ,24వ వార్డు మేకల రజిత,29వ వార్డు గండ్ర హరీష్ రెడ్డి కి మద్దతు తెలుపుతూ ప్రచారం చేసి వారిని మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి గెలిపించాలని వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ డ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కోరారు. 29వ వార్డు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అల్లం ఉమా, రాజేశ్వరి గారు కాంగ్రెస్ పార్టీ వీడి గండ్ర జ్యోతి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి బి.ఆర్.ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు ముందస్తు ప్రణాళికలు



**కాళేశ్వరం ఫిబ్రవరి:07(ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లో మే మొదటి వారం వరకు జరిగే సరస్వతి అంత్య పుష్కరాలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్ యూసుఫ్ తో కలిసి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గత ఆది పుష్కరాల లో జరిగిన ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా వారు కాళేశ్వర క్షేత్రంలో పార్కింగ్ స్థలాలు, మహారాష్ట్ర ,ఛత్తీస్గఢ్, మంచిర్యాల, కొమురం భీం, ఆదిలాబాద్ జిల్లాల నుండి మహారాష్ట్ర తెలంగాణ అంతర్రాష్ట్ర వంతెన వద్ద నుండి వచ్చే భక్తుల వాహనాలను నిలిపేందుకు పార్కింగ్ స్థలాలతోపాటు భక్తులకు ఘాట్ ల వద్దకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా ముందస్తుగా సర్వే నిర్వహిస్తున్నారు. గత పుష్కరాలలో జరిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పోలీసులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టుతుండటం విశేషం. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోహన్ రెడ్డి, ఎస్సై తమాషా రెడ్డి, రెవిన్యూ సర్వేయర్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యే నిజమైన ఆయుధం

## జీవితాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లే ఏకైక మార్గం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు-ముద్ర బోయిన వెంకటేశ్వర్లు

## విద్యా వెలుగులతో భవిష్యత్ దిశగా అడుగులు

## ఘనంగా తిర్మలయపల్లిలో కే జీ బి వీ స్కూల్ , కాలేజీ ఫేర్వెల్ వేడుక



**రాయపర్తి ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలయపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) స్కూల్, కాలేజీ ఫేర్వెల్ కార్యక్రమం శనివారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఆరో వార్డు మెంబర్ బరిగెల కుమారస్వామి పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు విలువైన సందేశాలు అందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూవిద్యే నిజమైన ఆయుధమని, అదే జీవితాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే మార్గమని అన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, గ్రామాన్ని పేదరికం నుంచి అభివృద్ధి దిశగా నడిపించే నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ఉన్నత విద్యాభ్యాసం చేసి, గొప్ప పదవులు సాధించి, రాష్ట్రానికి,దేశానికి ఆదర్శంగా నిలవాలనిహృదయపూర్వకంగా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం పాల్గొని అతిథులకు చిరు సన్మానం చేయడంతో పాటు విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి.మొత్తంగా ఈ ఫేర్వెల్ వేడుక విద్యార్థుల జీవితాల్లో మరపురాని మధుర జ్ఞాపకంగా నిలిచింది.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కండి

**సంగెం,ఫిబ్రవరి07(ప్రజాజ్యోతి):** నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులు అని ముందుకు సాగుతున్న విద్యార్థులు రాబోయే పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోగు అశోక్ డాక్టర్ శ్రీలత తెలిపారు.వరంగల్ నగరంలోని నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల(గుడి బడి)లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోటివేషనల్ కౌన్సిలింగ్ సెషన్ ను నిర్వహించారు.దీనిలో భాగంగా తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోగు అశోక్ డాక్టర్ శ్రీలతలు పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై సలహాలు సూచనలు ఇచ్చి విద్యార్థులను ఉత్తేజితులను చేశారు.పరీక్షలు అంటేభయంఉండకూడదని సమయాన్ని సరిగా వినియోగించుకోవాలని ఒక లక్ష్యంతో పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని ఈ సమయంలో ప్రతి విద్యార్థి ఆశావాహ దృక్పథంతో నెగెటివ్ ఆలోచనలకు దూరంగా ఉండాలి అని చెప్పారు.పరీక్షల ప్రిపరేషన్లు సమయపాలన చాలా ముఖ్యమని ఈ సమయంలో జంక్ ఫుడ్,ఆయిల్ ఫుడ్ లాంటి వాటికి దూరంగా ఉండి సులభంగా జీర్ణం అయ్యే ఆహారాన్ని తీసుకోవాలని చదువులో విరామాలు పాటించాలని అనేక అంశాలపై విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.ఈసందర్భంగాపాఠశాలప్రధానోపాధ్యాయులువెంకటేశ్వరరావు మాట్లాడుతూ..ఇలాంటి కౌన్సిలింగ్ సెషన్స్ నిర్వహించడం వలన విద్యార్థులలో భయం పోయి పరీక్షలను ఉత్తేజంగా రాసే అవకాశం ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# కోటగుళ్లలో మహాశివరాత్రి ఏర్పాట్లు ప్రారంభం

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, గ్రౌండ్ లెవెలింగ్ పనులు

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి07:**
ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఈనెల 15న మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో గ్రౌండ్ లెవెలింగ్ పారిశుద్ధ్య పనులు శనివారం ప్రారంభమయ్యాయి. మొదట ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూజలు నిర్వహించిన అనంతరం పంచాయతీ సిబ్బంది ఆలయ ప్రాంగణంలో పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు రోడ్లు శుభ్రపరిచే పనులు చేపట్టారు అదేవిధంగా జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని గ్రౌండ్ లో వేదిక వద్ద లెవెలింగ్ పనులు ప్రారంభించారు. మరో



నాలుగు రోజుల పాటు ఈ పనులు కొనసాగనున్నాయి.

# గణపురం లో రమబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి07:**
గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ 128 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది అంబేద్కర్ సతీమణిగా వారి వెంట ఉండి కష్టనష్టాలను ఓర్చుకొని వారికి అండగా నిలిచిన గొప్ప త్యాగ మూర్తి వారు పై చదువుల కోసం విదేశాలకు వెళ్ళినప్పుడు కుటుంబ బాధ్యతను తన బాధ్యత గల నడిపించిన ఆదర్శ మహిళ త్యాగం ఓర్పు విధేయతకు వారు ఉదాహరణ రమాబాయి అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి దండ వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్కసంపత్ ఇంజపెల్లి రవికుమార్ మోరే రాజు మరుపట్ల రాములు సామర్ల సంపత్ ఎన్నిండ్ల శ్రీకాంత్ కుమ్మరి రవి మండల నాయకులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

## ప్రత్యేక సెక్యూరిటీ అధికారి వాసుదేవ రెడ్డి



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో శనివారం రోజు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ తో కలిసి సీఎం ప్రత్యేక సెక్యూరిటీ అధికారి వాసుదేవరెడ్డి పరిశీలించారు. రేగొండ మండలం కొడవటంచలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించే హెలిప్యాడ్, ఆలయ ప్రాంతాలతో పాటు ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేసిన గెస్ట్ హౌస్ లను పరిశీలించి అక్కడి నుండి ఘనపురం మండలం చెల్పూరు పరిధిలోని వేయి క్వార్టర్స్ ఎదురుగా జరుగనున్న బహిరంగ సభ ప్రాంగణం, హెలిప్యాడ్ లను పరిశీలించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం ప్రత్యేక సెక్యూరిటీ అధికారి వాసుదేవా రెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.కోటంచ దేవస్థానంలో పూజ కార్యక్రమం అనంతరం విశ్రాంతి భవనం ప్రారంభిస్తారని,అనంతరం దేవాలయశీ పరిశీలిస్తారని తెలిపారు. అనంతరంభూపాలపల్లికి చేరుకొని చెల్పూర్ పరిధిలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 7.వ వార్డు అభ్యర్థి నూకల భూలక్ష్మి ని గెలిపించాలని ప్రచారం నిర్వహించిన ఏ.ఐ.టీ.యు.సీ నాయకులు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,ఫిబ్రవరి 7.**
భూపాల్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఏడవ వార్డు లో సిపిఐ ,సిపిఎం ,కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నూకల భూలక్ష్మి ని అధిక మెజార్టీతో,గెలిపించగలరు అని ఎస్ ఎన్ పి సి ఫిట్



సెక్రటరీ సొప్పరి సాంబయ్య , తాత కుమార్ యాదవ్, 8 ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ శంకర్ మరియు ఏఐటీయూసీ కార్యకర్తలు డోర్ టు డోర్ ప్రచారం చేయడం జరిగినది.

# జిల్లాల కుదింపుపై సీఎం స్పష్టత ఇవ్వాలి

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి07:** జిల్లాల కుదింపు అంశంపై



రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఉమ్మడి జిల్లా గండ్ర యువసేన అధ్యక్షులు, గణపురం పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి డిమాండ్ చేశారు.భూపాలపల్లి పర్యటన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జయశంకర్ సార్ పేరుతో ఏర్పాటైన భూపాలపల్లి జిల్లా భవితవ్యంపై క్లారిటీ ఇవ్వాలని, లేకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు అధికారంలోకి వచ్చి 26 నెలలు గడిచినా హామీలు అమలుకాలేదని, రైతులకు రైతుబంధు, బోనస్ ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు.

# ఘనంగా శ్రీ రామదాసు జయంతి వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి07:**
గణపూర్ మండలంలోని ధర్మారావుపేటలో శ్రీ రామదాసు భజన బృందం శ్రీ రామదాసు సేవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ రామదాసు 391 జయంతి వేడుకలు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మాన్యపు సిద్దేశ్వర్ స్వామి ఆదేశానుసారం ఘనంగా నిర్వహించడం జరిగిందని జయశంకర్ జిల్లా బాద్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ అధ్యకతన శ్రీ రామదాసు జయంతి వేడుకలు ధర్మారావుపేట లో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.. ఈ జయంతి సందర్భంగా గ్రామ విధులలో నగర సంకీర్తన చేయడం ఈ కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు స్వచ్ఛందంగా పాల్గొన్నారని కార్యక్రమ నిర్వాహకులు ఆకుల సుభాష్ ముదిరాజ్ పి. ఓదెల మల్లయ్య తెలిపారు. నగర సంకీర్తన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పూజారి రాజేందర్ గండు శ్రీనివాస్ భజన అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఆకుల దామోదర్ దూలం శంకర్ సేవ సమితి అధ్యక్షులు ఉపాధ్యక్షులు బెనికి రాజేందర్ పనికేల శివ కృష్ణ మహిళా సంఘం అధ్యక్షులు పనికెలా వసంత బస్వారాజుపల్లి అధ్యక్షులు కురిమిళ్ల తిరుపతి కేశెట్టి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డేంజర్ జోన్లో ఇండ్లను సేకరిస్తారా బొగ్గు తవ్వకాలు అపమంటారా

## సబ్ కలెక్టర్ తో ..నిర్వాసితుల వాగ్వాదం

**మల్హర్ రావు ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి:**
ఓసీపీకి డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లను సేకరించి పరిహారం,ప్యాకేజి




ఇస్తారా..లేదా బొగ్గు తవ్వకాలు అపమంటారాని భూ నిర్వాసితులు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,జెన్కో అధికారులతో భూ నిర్వాసితులు వాగ్వాదం చేశారు.శనివారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు తాడిచెర్ల మేము ఇండ్లను లీజుకు ఇచ్చుటకు ఒప్పుకొమని భూ నిర్వాసితులు తెల్సి చెప్పారు.డేంజర్ జోరంలో భూములు,ఇండ్లకు తీసుకోవాలి.ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇవ్వాలి.జెన్కో కంపెనీ, అధికారులు అది నుంచి మోసం చేస్తేనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని వన్ టైంలో సెటైల్విమెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు దండు రమేష్,ఉపాధ్యక్షుడు బండి రాజయ్య తోపాటు వంద మంది నిర్వాసితులు పాల్గొన్నారు.

# "సమ్మక్క-సారలమ్మ నా కొడుకు భారీ నుండి కాపాడండి" హుండీలో భక్తురాలి వినూత్న మొక్కు

**- మూడో రోజు 2కోట్ల ఆదాయం**

**- 828 హుండీల్లో 425 హుండీల నుండి మొత్తం 8కోట్ల 6 లక్షల ఆదాయం**




**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి)::** మేడారం మహా జాతర హుండీ లెక్కింపు మూడో రోజుకు చేరింది. హనుమకొండ లోని టీటిడి మండపంలో హుండీల లెక్కింపు కొనసాగుతుంది. ఈ లెక్కింపుకు కెనరా, యూనియన్ లతో పాటు పలు బ్యాంకులు సహకరిస్తున్నాయి. హుండీల్లో భక్తులు వేసిన కానుకలతో పాటు చిత్రమైన కోరికలు బయటపడుతున్నాయి. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తుల భక్తిశ్రద్ధకు మరో నిదర్శనం కనిపించింది. హుండీల్లో కానుకలు సమర్పించిన భక్తులు తమ కోరికలను వినూత్నంగా వనదేవతల ముందు వ్యక్తం చేశారు. వంద రూపాయల నోటుపై "సమ్మక్క-సారలమ్మ నా కొడుకు భారీ నుంచి కాపాడండి" అంటూ ఓ భక్తురాలు రాసి హుండీలో వేయడం గమనార్హం. ఇక మరికొందరు భక్తులు పెళ్లి కావాలని, సంతానం ప్రసాదించాలని తెల్ల కాగితాలపై రాసి హుండీల్లో సమర్పించారు. భక్తుల నమ్మకం, ఆరాధన ఎంతగా ఉందో ఈ సంఘటన స్పష్టంగా చూపిస్తోంది. మూడో రోజు మేడారం 140 హుండీల లెక్కింపు. 2కోట్ల 1లక్ష 90వేలు. ఇప్పటివరకు 425 హుండీల లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయం 8కోట్ల 6లక్షలు. మొత్తం 828 హుండీలకు గాను ఇప్పటి వరకు 425 హుండీలు ఓపెన్ చేశారు. వీటి నుండి 8 కోట్ల 6లక్షలు ఆదాయం వచ్చింది.

# గ్రామ న్యాయ సంరక్షణ మరియు మద్దతు కేంద్రం ప్రారంభం



**చెన్నారావుపేట ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి) :** సమాజంలోని పేదలు, వెనుకబడిన వర్గాలకు న్యాయాన్ని చేరువ చేయడమే లక్ష్యంగా చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ న్యాయ సంరక్షణ మరియు మద్దతు కేంద్రం (లీగల్ ఎయిడ్ క్లినిక్) శనివారం ప్రారంభమైంది. వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ ఈ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రతి పౌరునికీ సమాన న్యాయం అందాలన్న రాజ్యాంగ ఆశయాన్ని గ్రామస్థాయికి తీసుకురావడమే ఈ కేంద్రం ఉద్దేశ్యం మని కోర్టులు ప్రజల వద్దకు రావడమే ఈ కార్యక్రమ సారాంశం అని తెలిపారు. పేదలు, మహిళలు, వృద్ధులు, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు న్యాయం కోసం ఇబ్బంది పడకూడదు. అంటూ కుటుంబ, భూ వివాదాలు, గృహ హింస వంటి సమస్యలపై ఈ కేంద్రం ద్వారా ఉచిత న్యాయ సలహాలు, మార్గదర్శకత్వం లభిస్తాయి. లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను త్వరగా వరిష్కరించుకోవచ్చు. అని తెలిపారు. ఈ కేంద్రంలో పారా లీగల్ వాలంటీర్ హరీష్ ప్రతి శనివారం అందుబాటులో ఉంటారు. ప్రజలకు అవసరమైన నోటీసులు, దరఖాస్తులు, పిటిషన్లు రూపొందించడంలో ఆయన ఉచితంగా సహాయం చేస్తారని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. సాయికుమార్, మండల తహసిల్దార్ మహమ్మద్ అబిద్ అలీ, ఆర్ ఐ రషీద్, గ్రామ సర్పంచ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి యెర్ర రజిని గెలుపు ఖాయం భారీ మెజార్టీ పైనే దృష్టి

**దశాబ్దాలుగా ప్రజా సేవలో నిమగ్నమైన దంపతులు యెర్ర రజిని వరప్రసాద్ రావ్ లు**

**ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి) :** మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యెర్ర రజిని వరప్రసాద్ రావ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఓటర్లను కోరారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 8 వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ వారికి పదవి లేకపోయినా 8వ వార్డు ప్రజలకు ప్రజా సేవలో గత 20 ఏళ్లుగా నిమగ్నమై పని చేస్తున్నారని, పేదల కోసం తన సొంత ఖర్చులతోనే ఆర్థిక సహకారం అందిస్తున్నారని అన్నారు. వారు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి హస్తం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. రజినీ మాట్లాడుతూ ఎన్ జి ఓ ద్వారా పేద విద్యార్థులకు, వికలాంగులకు, వృద్ధులకు వేలాది మంది నిరుపేదలకి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించినట్లు చెప్పారు. తాను 8వ వార్డు కౌన్సిలర్ గా గెలిస్తే వార్డు అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తామని ఓటర్లకి తెలియజేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉందని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలని సంపూర్ణంగా వార్డుకు తీసుకొస్తామని చెప్పారు. మున్సిపాలిటీకి కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి వేగవంతమవుతుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహకారంతో వార్డుని అన్ని విధాల అభివృద్ధి చేసి మోడ్రన్గా తీర్చిదిద్దుతానని చెప్పారు. ప్రతి సమస్యను తాను దగ్గరుండి పరిష్కరిస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు . డబ్బు మీద



వ్యామోహం తమకు లేదని, వార్డు ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తామని అన్నారు. వారు వినూత్నంగా తాము చేసిన సేవలను వివరిస్తూ ప్రచారం చేశారు. 8వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా నాకు ఓటు వేయటానికి ఉత్సాహంగా ఉన్నారని ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలి పించుకోవడానికి ఓటర్లు సుముఖంగా ఉన్నారని ఈ క్రమంలో గత మూడు రోజులుగా విస్తృతంగా 8వ వార్డులో పర్యటిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని గెలుపు ఖాయంగా వార్డు ప్రజలు ప్రజలు చెప్పుకుంటున్నారని నేను గెలిస్తే వార్డుకు మంచి అవకాశాలు ఉంటాయని, ప్రజల్లో చర్చ జరుగుతుందని గెలుపే ధ్యేయంగా ప్రజల్లో దూసుకుపోతున్నామని భారీ మెజార్టీ కోసం ప్రయత్నిస్తున్నామని రజినీ అన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కార్యక్రమం




**కొడకండ్ల, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి) :** మండలంలోని నర్సింగాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఆరోగ్య లక్ష్మి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గోపాల్ దాస్ లలిత వెంకటయ్య, ఉప సర్పంచ్ కప్పల రంగయ్య, ఏఎంసి డైరెక్టర్ వలబోజు రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, మహిళల ఆరోగ్యం కొరకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో పౌష్టిక ఆహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సోమయ్య, అంగన్వాడీ టీచర్లు పద్మ, నిర్మల, ఆయా ఉప్పలమ్మ, సిబ్బంది, మహిళలు గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# ధరావత్ ఈర బాయి మృతికి బీఆర్ఎస్ నాయకుల నివాళి



**చెన్నారావుపేట ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** మండలంలోని పత్తి నాయక్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని బురుకుంట తండాలో విషాదం చోటుచేసుకుంది. ధరావత్ రాములు తల్లి ధరావతి ఈర బాయి శనివారం మరణించారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బురుకుంట తండాను సందర్శించి, ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న, మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి, ఎంపీటీసీ కడారి సునీత, సాయిలు, ఎర్ర మల్లారెడ్డి, కడుదురి సంపత్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నార్లపురం ఐలయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు మురహరి రంజిత్, గోవింద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న సమ్మె విజయవంతం చేయండి

**సిఐటియు మండల అధ్యక్షుడు షేక్ ఉస్మాన్ పిలుపు**



**ఖానాపూర్/ఫిబ్రవరి:7 (ప్రజా జ్యోతి):** కార్మికుల పలు డిమాండ్లు నెరవేర్చుకునేందుకు ఈనెల 12న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని ఖానాపూర్ సిఐటియు మండల అధ్యక్షుడు షేక్ ఉస్మాన్ భాష పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల పంచాయతీ అధికారి సునీల్ కుమార్ రాజుకు సమ్మె నోటీసు అందజేశారు. మండలంలోని అంగన్వాడి, ఆశ వర్కర్లు కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బంది, రైతులు మొదలగు కార్మికుల శ్రేయస్సు కోరే ప్రతి ఒక్కరు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఉస్మాన్ కోరారు. కార్యక్రమంలో యాకోబు, ప్రసన్న, పార్వతి, రేణుక, బిక్షపతి, విజయకుమార్, అనిల్ ఉన్నారు.